క్లుప్తంగా

పోలీసులకు వైద్య పరీక్షలు

తెనాలిరూరల్: సబ్‌డివిజన్‌లోని పోలీసు సిబ్బందికి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ బి.జనార్ధనరావు పర్యవేక్షణలో గుంటూరు రమేష్ హాస్పిటల్స్ సహకారంతో పరీక్షలు చేశారు. డాక్టర్ మానస వైద్య పరీక్షలు చేశారు. విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడితో ఉండే పోలీస్ సిబ్బందికి ఇటువంటి వైద్య శిబిరాల ద్వారా ఆరోగ్య అవగాహన కల్పించడం అవసరమని డీఎస్పీ జనార్ధనరావు అన్నారు. కార్యక్రమంలో పలు పోలీస్ స్టేషన్ల సీఐలు చంద్రశేఖర్, వెంకట్రావు, రమేష్ బాబు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ



తెనాలిఅర్బన్: ప్రగడకోటయ్య, గుర్రంగాంధీ మెమోరియల్ చారిటబుల్ సొసైటీ తెనాలి ఆధ్వర్యంలో మంగళవారం ముత్తెంశెట్టిపాలెంలోని ది పద్మశాలీ వెల్ఫేర్ సొసైటీ, శిల్పి అక్కల రామయ్య కోటి రత్నమ్మ కళ్యాణ మండపంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. అలాగే పేద పద్మశాలీయ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.పురుషోత్తమరావు, గుర్రం జయకార్, సిహెచ్.బాబు, సిహెచ్.రాధిక, సిహెచ్.సాయి తపస్వి, జి.లావణ్య, కె.వర్షిణీ, డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రగడ రాధాకృష్ణ, రాచాబత్తుని బ్రహ్మం పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీను నాయక్ విగ్రహ ఆవిష్కరణ



తూములూరు(కొల్లిపర): ప్రజావైద్యుడు డాక్టర్ శ్రీనునాయక్ విగ్రహాన్ని కుటుంబ సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. ఆయన స్వగ్రామమైన తూములూరు గ్రామ శివారు సుగాలీ తండా(లంబాడి పాలెం)లో ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా సతీమణి జె.మాధవి, కుమార్తెలు దివ్య, శ్రీసాయి పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.గోవిందనాయక్, డాక్టర్ కె.వీరాంజనేయనాయక్, డాక్టర్ బి.లక్ష్మణానాయక్, డాక్టర్ డి.రవీంద్రానాయక్ , డాక్టర్ ఎస్.శ్రీధర్‌చంద్, డాక్టర్ వి.సోమశేఖర్,రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు, సిబ్బంది హాజరయ్యారు.

నేడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

తెనాలిఅర్బన్: తెనాలి పట్టణ పరిధిలోని 4, 23 వార్డులలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. 4వ వార్డు నందులపేట-2, 23వ వార్డు చంద్రబాబు నాయుడు కాలనీ-2 సచివాలయాల వద్ద సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే సచివాలయాలలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేసే బోర్డులను ఆవిష్కరించనున్నట్లు వివరించారు.

డిసెంబర్ 3న యూటీఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు

రేపల్లె: యూటీఎఫ్ బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో పట్టణంలోని మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్(ఎంసీఏ) హాలులో డిసెంబర్ 3వ తేదీన స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు జే వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎ.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక ఎంసీఏ హాలు ఆవరణలో యూటీఎఫ్ సభ్యులతో కలిసి స్వర్ణోత్సవ వేడుకల వాల్‌పోస్టర్‌ను మంగళవారం విడుదల చేసి మాట్లాడారు. వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, శాసనమండలి సభ్యుడు కేఎస్. లక్ష్మణరావులతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎంవీబీ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్ బాపయ్య, యూటీఎఫ్ నాయకులు కె.సాయిప్రసాద్, సుబ్రహ్మణ్యం, కేపీ నాయుడు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

మంగళగిరి: దళిత మహిళలు ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలని దళిత స్త్రీల స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఝాన్సీ అన్నారు. నగర పరిధిలోని రత్నాలచెరువు ఆత్మకూరులలో మంగళగిరి దళిత స్త్రీల హక్కులపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఝాన్సీ మాట్లాడుతూ దళిత స్త్రీలలో ఐకమత్యం లేకపోవడం వలన ప్రతి సమస్యకు పోలీస్‌స్టేషన్లు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నారని, ఆలాంటి మనోధైర్యం కల్పించి వారి సమస్యలు పరిష్కరించేందుకు తమ సంస్థ వారికి అండగా నిలుస్తుందన్నారు. అద్దంకి రోహిణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంస్థ ప్రతినిధులు జి.సత్య పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్
- మూడో వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



3వ వార్డులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్, వేదికపై చైర్‌పర్సన్ రాధిక తదితరులు

తెనాలిఅర్బన్: గత ఎన్నికల్లో ప్రజలు ఎంతో నమ్మకంతో వైఎస్సార్ సీపీని గెలిపించి అధికారం ఇచ్చారని, వారి నమ్మకాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మూడో వార్డులోని ఎన్‌వీఆర్ కాలనీలోని సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందించినట్లు చెప్పారు. అలాగే సచివాలయ వ్యవస్థ ద్వారా వలంటీర్లను నియమించి ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం సామాజిక పింఛన్లను అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ద్వారా సంక్షేమం పొందిన ప్రజలు ఎంతో భరోసాతో జీవనం సాగిస్తున్నారని వివరించారు. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని రానున్న రోజుల్లో కూడా నిలబెట్టుకునే విధంగా ప్రయత్నిస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ తమ ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. 3వ వార్డులో ఇప్పటి వరకు రూ.31.15 కోట్ల సంక్షేమాన్ని అందించినట్లు చెప్పారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేసే బోర్డులను, జగన్ ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు అవసరం అనే బుక్‌లెట్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. సమావేశంలో కౌన్సిలర్ ఆవుల కోటయ్య, వైఎస్సార్ సీపీ తెనాలి పట్టణ క్లస్టర్-1 కన్వీనర్ మద్దాలి శేషాచలం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమ తెనాలి కన్వీనర్ తిరుమలశెట్టి శ్రీనివాసరావు, మేనేజర్ అప్పలరాజు, ఏఈ ఫణీ, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

■ 21వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం మారీసుపేట-2 సచివాలయం వద్ద నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరించారు. వార్డులో ఇప్పటి వరకు రూ.27.39 కోట్లతో సంక్షేమాన్ని అందించినట్లు చెప్పారు. అనంతరం సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేసే బోర్డులను, జగన్ ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు అవసరం అనే బుక్‌లెట్‌ను ఆమె ఆవిష్కరించారు. సమావేశంలో కమిషనర్ ఎం.జశ్వంతరావు, కౌన్సిలర్లు షేక్ దుబాయ్‌బాబు, తాడిబోయిన రామయ్య పాల్గొన్నారు.



చక్రాయపాలెంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

గుడివాడలో పల్లెకు పోదాం..

తెనాలిటౌన్: దళితులకు శ్మశానవాటిక ఏర్పాటుకు జనవరి నాటికి స్థలసేకరణ పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వెల్లడించారు. రూరల్ మండలం గుడివాడలో మంగళవారం 'పల్లెకుపోదాం' కార్యక్రమాన్ని సచివాలయం ఆవరణలో నిర్వహించారు. గ్రామ సెంటర్లో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో అభివృద్ధి పనుల బోర్డును ఎమ్మెల్యే శివకుమార్ ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ ఆవరణలో నిర్వహించిన సభకు మాజీ ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సభలో ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ గ్రామంలో అర్హులకు సంక్షేమ పథకాల ద్వారా రూ.24 కోట్లు బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేశామని తెలిపారు. మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ సచివాలయం, ఆర్బీకె, వెల్‌నెస్ సెంటర్లను రూ.2 కోట్లతో నిర్మించామన్నారు. ఎంపీపీ చెన్నకేశవులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఎమ్మెల్యే శివకుమార్‌లను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కోపల్లె సర్పంచి చింతలకు మారి, ఎంపీటీసీ సభ్యులు కె.కిషోర్‌బాబు, పార్టీ గ్రామ కన్వీనర్ బి.రమేష్, సచివాలయ కన్వీనర్ బి.అజయ్‌రాణి, ఇన్‌చార్జి ఎంపీడీఓ వి.ప్రతాపరెడ్డి, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ జి.సుభాష్‌చంద్రబోస్, పార్టీ నాయకులు కె.శివరామబ్రహ్మం, పి.సాల్మన్‌రాజు, ఎం.ధనకిషోర్, టి.రాజేష్, బి. సతీష్, కె.బుచ్చయ్య, నాగేశ్వరరావు, వై.రవికుమార్, అబ్రహం, పీఆర్ ఏఈ ఎం.వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, పాల్గొన్నారు.

జగనన్నతోనే సుపరిపాలన

చక్రాయపాలెం(కొల్లిపర): సంక్షేమ పథకాలతో సుపరిపాలనే లక్ష్యంగా అన్ని వ్యవస్థల్లోనూ మార్పులు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావడం చరిత్రాత్మక అవసరమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అవుతు పోతిరెడ్డి అన్నారు. మండలంలోని చక్రాయపాలెం గ్రామ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా పల్లెకు పోదాం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీ జెండా ఎగురవేశారు. సచివాలయంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచి చందు బాబూరావు, బీహెచ్ సంజీవరెడ్డి, ఎంపీడీఓ వి.విజయలక్ష్మి పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

తెనాలిఅర్బన్: సినీ నిర్మాత, వైఎస్సార్ సీపీ నేత దాసరి కిరణ్‌కుమార్ పుట్టిన రోజును పురస్కరించుకుని షేక్ మీరావలి, కుర్రా శ్రీను సంయుక్త ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి అన్నదాన కేంద్రంలో మంగళవారం పేదలకు అన్నదానం చేశారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన కేక్‌ను వారు కట్ చేసి కిరణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కె.రవిశంకర్, పెచ్చింగ్ సుభానీ, మునిపల్లి వంశీ, రాజు, శ్రీను, శేఖర్ పాల్గొన్నారు.

కష్టపడితే ఆకాశమే హద్దు

మాజీ క్రికెటర్ అంబటి రాయుడు



టౌన్‌చర్చిలో ప్రత్యేక ప్రార్థనలో అంబటి రాయుడు

తెనాలిరూరల్: విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కష్టపడడమే ఏకైక మార్గమని, లక్ష్యాన్ని చేరుకుంటే ఆకాశమే హద్దు అని భారత మాజీ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు సూచించారు. తెనాలిలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఉదయం 10 గంటలకు తెనాలి చేరుకున్న ఆయన బోసురోడ్డులోని టౌన్ చర్చిని సందర్శించారు. అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. టౌన్ చర్చి పాస్టర్ దేవరపల్లి ఏసురత్నం దేవుని ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా క్రికెటర్ రాయుడు మాట్లాడుతూ తెనాలిలో పురాతన టౌన్ చర్చిని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరిపై ప్రభువు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం బుర్రిపాలెం రోడ్డులోని వెస్ట్‌బెర్రి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌కు వెళ్లగా స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. చదువుకుంటూనే క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని చెప్పారు. పరీక్షల సమయంలో ఎవరూ ఒత్తిడికి లోనుకావద్దని సూచించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ డ్రైవర్లు, వర్కర్లు, సిబ్బందితో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. డిపో మేనేజర్ ఎ.రాజశేఖర్, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఉద్యోగులతో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు. అనంతరం బుర్రిపాలెం రోడ్డులోని ఏఎస్ఎన్ ఫార్మసీ కాలేజీలో విద్యార్థులతో ఇష్టాగోష్టి కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాలకు వచ్చిన క్రికెటర్ రాయుడును ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకటరమణ, అధ్యాపకులు సత్కరించారు.

నేడు విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

తెనాలిటౌన్: రూరల్ మండలం నందివెలుగు గ్రామంలో 33/11 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్‌ను బుధవారం ప్రారంభించనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.వి.చిరంజీవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ హాజరవుతారని చెప్పారు.

ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ వీసీకి భాస్కర అవార్డు

మంగళగిరి: నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీ మనోజ్ అరోరాకు సైన్స్ అండ్ టెక్నాలజీ అత్యున్నతమైనదిగా పేరుగాంచిన ప్రఖ్యాత భాస్కర అవార్డు లభించింది. అంతరిక్ష పరిశోధనలలో పేరున్న ఇండియన్ సొసైటీ ఆఫ్ రిమోట్ సెన్సింగ్(ఐఎస్ఆర్ఎస్) అవార్డును ప్రకటించింది. సొసైటీ వార్షిక సమావేశం సందర్భంగా మంగళవారం పూనేలో అవార్డును ప్రదానం చేశారు.


పూలే ఆశయసాధనకు కృషి చేయాలి



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు

తెనాలిఅర్బన్: జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. సాంఘిక సంస్కర్త జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని గంగానమ్మపేటలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పూలే దంపతులు విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని గుర్తు చేశారు. వారి సేవలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు కె.నిర్మల, ఆర్.సుష్మ, ఎంపీపీ సీహెచ్ ధర్మరాజులు, కౌన్సిలర్ షేక్ ఇస్మాయేల్, మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు టి.రమేష్, కె.ఈశ్వర్, కె. వెంకటేశ్వరరావు, కె.సత్యం, ఎ.కిరణ్, చందు సాయి, పి.వెంకటేశ్వరావు, కె.క్రాంతి పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



పిడపర్రు(కొల్లిపర): కేంద్ర పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈఓపీఆర్డీ పి. పూర్ణశంకరరావు అన్నారు. మండలంలోని పిడపర్రు, పిడపర్తిపాలెంలో పీఎం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు కేంద్రం అమలు చేస్తున్న వివిధ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారులు డ్రోన్ ద్వారా పంటలకు మందుల పిచికారీపై రైతులకు అవగాహన కల్పించారు. సభ అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అర్హత ఉన్న లబ్ధిదారుల పేర్లు నమోదు చేసుకున్నారు. గ్రామంలో పథకాలతో ప్రదర్శించే వాహనం ద్వారా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పిడపర్రు సర్పంచి దూరు దర్నబాబు, పిడపర్తిపాలెం సర్పంచి బొల్లు కరుణశ్రీ, ఏఓ కె.వెంకటరావు, మండల వైద్యాధికారి చిక్కాల లక్ష్మీసుధ, సివిల్ సప్లయిస్ డెప్యూటీ తహసీల్దార్ జేవీఎస్ఎస్ మూర్తి పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల గర్జనను జయప్రదం చేయండి

తాడేపల్లిరూరల్: రజకుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3, 4 తేదీల్లో నిర్వహించనున్న రజకుల గర్జన సభను జయప్రదం చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తూరు తాడేపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3,4 తేదీల్లో తాడేపల్లిగూడెం అపరాల మార్కెట్‌లో జరిగే రజకుల గర్జన సభ, చైతన్య తరగతులకు రజక వృత్తిదారులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు మోర్తోట సుబ్బారావు, కొత్తపల్లి వీరాంజనేయులు, తాళ్లూరి శివయ్య పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మీదేవి



క్రీడలను ప్రారంభిస్తున్న విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మీదేవి

బాపట్ల: ఆరోగ్య పరిరక్షణకు, మానసిక వికాసానికి యువతకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, ఆటల పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు టీమ్ వర్క్‌తోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర్భాగ, అనుబంధ అంతర్ కళాశాలల క్రీడలు, ఆటలు, విభాగాలలో ప్రథమ దశ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొని, పావురాలను, బెలూన్లను ఎగురవేసి పోటీలను ప్రారంభించారు. వీసీ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసాన్ని, మనో నిబ్బరాన్ని పెంచుకోవడానికి, పోటీతత్వంతో ఎదగడానికి క్రీడలు, ఆటలు అత్యుత్తమ మార్గాలని సూచించారు. మానవ సంబంధాల మెరుగుదలకు అవకాశాన్ని కల్పిస్తాయనున్నారు. పోటీలలో గెలిచినా, ఓడినా సమంగా తీసుకోవాలని, తదుపరి గెలుపు కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. విభేదాల జోలికి పోకుండా ఉల్లాసంగా ఆడాలని సూచించారు. విద్యార్థుల మధ్య చెలరేగే సంఘర్షణలను సైతం క్రీడల్లో కలిసి మెలిసి పాల్గొనడం ద్వారా నిరోధించవచ్చన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలకు క్రీడలకు సంబంధించిన వసతుల మెరుగుపరుస్తామని తెలిపారు. బాపట్ల ఆర్డీవో గంధం రవీందర్ మాట్లాడుతూ వ్యవసాయ ఆవశ్యకతను, ప్రాముఖ్యతను కొనియాడారు. దేశ ప్రజలకు ఆహారాన్ని అందించేందుకు, ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతున్న రైతులను, శాస్త్రవేత్తలను, విద్యార్థులను అభినందించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తూ మూడు రోజులపాటు జరిగే ఈ పోటీలలో 18 కళాశాలలకు చెందిన 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారని, వారికి అన్ని వసతులు కల్పించామని తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తుందని, రాష్ట్ర విభజన అనంతరం లాక్‌డౌన్ సంవత్సరాన్ని మినహాయించి వరుసగా ఆరుసార్లు ఈ క్రీడలను నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులు ఈ క్రీడల్లో చురుకుగా పాల్గొని విశ్వవిద్యాలయానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సభకు అధ్యక్షత వహించిన డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ పి.సాంబశివరావు పిలుపునిచ్చారు. ప్రత్యేక అతిథి రిజిస్ట్రార్ డాక్టర్ జి. రామారావు, గౌరవ అతిథిగా వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి. స్మిత్, డాక్టర్ ఎన్టీఆర్ కాలేజీ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అసోసియేట్ డీన్ డాక్టర్ వై. రాధ, విశ్వవిద్యాలయ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రవికాంత్‌రెడ్డి, ఆఫీసర్ ఇన్‌చార్జి ఆఫ్ స్టూడెంట్ యాక్టివిటీస్ డాక్టర్ టి.వి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.